# ఆగిపోయిన కథ



## భాగవతుల సుబ్రహ్మణ్యం

కొన్ని కొన్ని సమయాల్లో కొంతరికి పట్టరానంత ఆనందం కలుగుతూ ఉంటుంది. ఆ ఆనందస్థితిలో వాళ్ళేం చేస్తూంటారో వాళ్ళకే తెలియదు. వాళ్ళు తమ ఆనందాన్ని ప్రకటించుకొనే విపరీతపు తీరును చూసి ఎదుటివాళ్ళు 'ఉన్నట్టుండి వీడి కేం-పిచ్చి పట్టలేదుగదా!' అని అనుకోవడం కూడా కద్దు. వంటిబాబు పరిస్థితి ప్రస్తుతం సరిగ్గా అలాగే ఉంది. ఓ ప్రముఖ వారపత్రికలో సదరు వంటిబాబు వ్రాసిన 'హోటల్లో ప్రేమ' అనే కథ అచ్చయింది. అదీ వంటిబాబుకి పట్టరానంత ఆనందం కలిగించిన విషయం.

ఆ విధంగా అత్యంతానంద కందళిత హృదయారవిందుడైన వంటిబాబు తన కథ పడిన వారపత్రిక చేత బుచ్చుకొని, మార్కెట్ సెంటర్‌నుంచి ఇంటికి రన్నింగ్ రేస్ స్టార్టు చేశాడు. తెలుగు సినిమా హీరోలా అడ్డువచ్చిన వాహనాలన్నిటిమీదనుంచి హై జంప్ చేస్తూ, ఇంటికి చేరేలోగా పాత స్కూటర్లనీ, పదహారు కార్లనీ, పది బస్సుల్నీ దాటేసి, రికార్డు బ్రేక్ చేశాడు. ఇన్నిటి మీదనుంచి హై జంప్ చేసి వచ్చినా, కాళ్ళు గల్లంతు కానందుకు ముందు ఇంట్లో యావన్మందీ సంతోషించి, ఆ తరవాత వంటిబాబు కథ పడిందని తెలిసి

మూకా ఉమ్మడిగా మూర్ఛపోయారు. ఒక్కొక్కరి మీదా నీళ్ళు జల్లి స్పృహ తెప్పించేసరికి చాలా లేటవుతుందని గ్రహించిన చంటిబాబు అందరి మీదా పడేటట్లుగా బకెట్టు నీళ్ళు వాళ్ళ ముఖాల మీద కొట్టి తెలివి తెప్పించాడు.

కళ్ళు నులుముకొని అందరూ చంటిబాబు వంక వింతగా చూడసాగారు. వాళ్ళ దృష్టిలో చంటిబాబు విశ్వరూప సందర్శన మిస్తున్న శ్రీకృష్ణుడంత ఎత్తుగా ఎదిగిపోయినట్టు కని పించాడు.

అందరికంటే ముందుగా తేరుకున్న చంటిబాబు తండ్రి వరాంకుశం—"ఒరేయ్! నువ్వు...నువ్వు కథ వ్రాసేవా? అస లది నువ్వు వ్రాసిన కథేనా? జాగ్రత్తగా చూసుకున్నావా?" అని ఆశ్చర్యంగా అడిగారు.

"అవు న్నాన్నా! అచ్చంగా నేను వ్రాసిన కథే! ఇదిగో చూడండి!" అంటూ చూపించేసరికి, "ఒరేయ్, అన్నయ్యా! ఇది అన్యాయం! ఎప్పుడోగానీ ఏ పత్రికా తిరగెయ్యని నాన్నగారికి ముందు చూపిస్తావా? పత్రికలంటే పడి చచ్చే దాన్ని—కథలంటే కళ్ళు పీక్కొని చూసేదాన్ని—నాకు ముందు చూపిస్తావా?" అంటూ రయ్ మని వచ్చి తండ్రి చేతిలో పుస్తకం లాక్కొంది శైలజ.

ఆ లాక్కోవడంలో పత్రిక కాస్తా 'ఫర్'మని చిరిగిపోయింది. వెంటనే చంటిబాబు చెయ్యి గాలి లోకి లేచి, "ఆఁయ్! నా కథ పడిన పత్రిక చించేస్తావా!" అంటూ చెల్లెలి కో నాలుగు వడ్డించేసరికి శైలజకి రోషం వచ్చి, "బోడి కథ! మహా వ్రాసేవ్ లే!" అంటూ వంటింట్లోకి వెళ్ళి పోయింది.


"అందుకేనా నాన్నకి ఇస్తూ ఉంటే అడ్డంగా వచ్చి చింపేశావు?" మళ్ళీ మండిపడబోతూంటే తల్లి మంగతాయారు వచ్చి, "ఒరేయ్, 'చంటాడా! ఎందుకొచ్చిన బాధ గానీ, నీ కథేదో నువ్వే చదివి వినిపించేయ్! అందరికీ ఒక్కసారే తెలిసిపోతుంది. ముందు వెనకల కొట్లాట ఉండదు" అని సలహా ఇచ్చింది.

"అయితే, చదువుతాను. వినండే, అమ్మా!" అని వంటింట్లోకి ఒకసారి తొంగి చూశాడు. శైలజ ఇంకా మూతి ముడుచుకొనే కూర్చుంది.

'అరె! ఎంత పని చేశా న్నేను! నా కథ మీద బాగుందనో, బాగులేదనో సద్విమర్శ ఇచ్చే అలభ్యమైన పాటకురాల్ని పోగొట్టుకున్నాను' అని మనసులో అనుకున్న చంటిబాబు—"పోనీలే, చెల్లాయ్! ఈసారి కేదో అయిపోయింది. ఇంకెప్పుడూ కొట్టనుగా? ప్లీజ్, నన్ను మన్నించి నా కథ వినవూ?" అని బ్రతిమాలాడు.

మళ్ళీ మళ్ళీ బ్రతిమాలించుకున్నాక, విచారణ చెయ్యడానికి సింహాసనా న్నలరించబోయే మహారాణి దర్పం ఒలకబోస్తూ వచ్చి సోఫాలో కూర్చుంది శైలజ.

చంటిబాబు ఏకబిగిని కథంతా చదివి, 'ఎలా ఉంది?' అన్నట్లు అందరి ముఖాలవైపూ చూశాడు. 'పీ ముఖంలా ఉంది!' అనే భావమే గోచరిస్తోంది




అందరి కళ్ళలోనూ. శైలజమాత్రం సీరియస్‌గా పోజుపెట్టి ఆలోచిస్తోంది. ఎవరూ మాట్లాడక పోయేసరికి చంటిబాబుకి చిరాకేసి, "ఏం? ఎవరికీ నోరు లేదా? ఎలా ఉందో చెప్పి ఏడవరేం?" అని విసుక్కున్నాడు.

"అదేమిట్రా, చంటీ! అప్పుడే కథ పూర్తి అయిపోయిందా?" ఆలోచిస్తూ ఉండిపోయారు కోదండరామయ్యగారు—"అని చదివి ఆపేశావేం? తరవాత చదువు మరి!" అంది మంగతాయారు దీర్ఘం తీస్తూ.

"ఇంకేమిటే చదవమంటావ్? అక్కడితో కథ సరి! మెరుపులా ప్రారంభించి, మెరుపులా సాగదీసి, మెరుపులా పూర్తి చెయ్యడం ఈ కాలం కథల లక్షణం!" చెప్పాడు చంటిబాబు.

"అందుకే కాబోలు కొందరు రచయితలు ఒక్క మెరుపు మెరిసి వెలిసిపోతున్నారు!" తాపీగా సిగరెట్ అంటిస్తూ అన్నారు వరాంకుశంగారు.

"నాన్నోయ్! నువ్వెవర్నైనా అను! నేను బాధపడనుగాని, రచయిత ల్నేమన్నా అంటే నేను సహించలేను. ఏమనుకుంటున్నారో ఏమిటో? కుళ్ళిపోతున్న ఈ సమాజాన్ని కెలికి, పురుగులు పట్టిపోతున్న ఈ సంఘాన్ని పొడిచి...." ఇంకా ఏదేదో చెప్పబోతూండగా చంటిబాబు తమ్ముడు చిట్టిబాబు మధ్యలోనే అందుకొని, "రచనా రోగాల్ని అందరికీ పంచిపెడుతున్నా రీ రచయితలు!" అంటూ పూర్తిచేశాడు.

"ఒరేయ్, వెధవా! నీకేం ఒంట్లో బాగాలేదా? రచయితలు రోగాల్ని పంచిపెట్టే వాళ్ళా? నీకేం తెలుసురా అసలు?" ఆవేశపడి పోతూంటే, నిదానంగా అన్నాడు చిట్టిబాబు: "కోప్పడకు, బ్రదర్! కుళ్ళు (సమాజాన్ని) కెలికితే, అందు లోంచి పురుగులు బయటికి వస్తే, అవి అంటు రోగాల్ని వ్యాపింప జెయ్యడం గురించి నువ్వు నాలుగవ తరగతి సైన్సు పుస్తకంలో చదువు కోలేదా? అయ్యో! నాలుగవ తరగతి పరిజ్ఞాన మైనా సరిగా లేనివాడివి కథలు వ్రాయాలన్న పిచ్చి ఆలోచన ఎలా వచ్చిందిరా?" అంటూ జోక్ చేసేసరికి, చంటిబాబుకి చిర్రెత్తుకొచ్చి, "ఛ, ఛ! అసలు మీకి బుద్ధి తక్కువ. నేను

కథలు వ్రాయడమూ అని మీ రంతా కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారు. వెర్రి వెధవనై మీ ముందు కథ చదివి, అంతకంటె వెర్రిగా మిమ్మల్ని అభిప్రాయం అడిగాను. ఇప్పుడు బాగా తెలిసి వచ్చింది. చస్తే ఇంకెప్పుడూ మీకు నా కథలు చూపించనుగాక చూపించను!" అంటూ వీధిలోకి వెళ్ళిపోయాడు.

• • •


చంటిబాబు కిప్పుడు వేరే ఆలోచనలు ఏమీ రావటంలేదు. తన రచన మీద సద్విమర్శ కావాలి. అదీ బాగుందనో, బాగులేదనో ముఖంమీద అనేయ గల వాళ్ళనుంచి ఆ విషయం రాబట్టాలి. ఎలా?

తరవాతి సంచికలలో తన కథ మీద పాటకుల నుంచి ఉత్తరాలు వస్తాయి, నిజమే. అయితే ఈ పాటకులు తమ ఉత్తరాలు ప్రచురింపబడాలనే (పడే) ఉద్దేశంతో ముఖచిత్రాన్ని కలిపి బాగుందని వ్రాసేస్తారు. వాళ్ళ ముఖం కానీ, ముఖచిత్రం బాగుండడ మేమిటి? బాగా లేకపోవడ మేమిటి?

కాని, వాళ్ళ దృష్టితో చూస్తే ముఖచిత్రం బాగున్నదనో, బాగులేదనో చెప్పక తప్పదు. ఎందుకంటే, వేసిన ముఖచిత్రం వాళ్ళ అభిమాన నటిదో, నటుడిదో అయితే బాగుందనీ, వాళ్ళ ఎక్స్పార్టీ నటుడిదో, నటిదో అయితే బాగాలేదని వ్రాస్తూ, పనిలో పనిగా 'కథలన్నీ బాగున్నాయి. సీరియల్ మరి రెండు పేజీలు పెంచండి. కార్టూన్ల కొంచెం ఎక్కువ చేయండి' అంటూ సూచన లిస్తారే కానీ, ఫలానా కథలో ఫలానా రచయిత ఈ విధంగా వ్రాసిన తీరు మాకు నచ్చిందనో, నచ్చలేదనో వివరించరు. అందుచేత చంటిబాబు ఆ పొల్లు పొగడ్తలకోసం వెయిట్ చేయకుండా ఎవరికీ తెలియని విధంగా తన కథమీద అభిప్రాయం సేకరించాలని ఒక పథకం ఆలోచించాడు.

దాని ప్రకారం చంటిబాబు తిన్నగా రైల్వే స్టేషన్‌కు వెళ్ళాడు. స్టేషన్‌లో ఏదో పాసెంజర్ ఆగి ఉంది. అది అక్కడినుంచే బయలుదేరుతుంది. బయలుదేరడానికి ఇంకా గంటన్నర టైముంది.

చంటిబాబు స్టేషన్‌లోని బుక్‌స్టాల్ దగ్గర ఏవో పుస్తకాలు తిరగేస్తున్నట్లు నటిస్తూ, తన కథ పడిన వారపత్రిక ఎవరు కొంటున్నారో చూడా




సాగాడు. ఎంతోమంది రకరకాల పత్రికలు కొంటున్నారు కాని, ఆ పత్రికవైపు ఎవరూ చూడడం లేదు. వంటిబాబుకి ఆనాటి వీక్ తన్న మీద విపరీతమైన కోపం వచ్చింది.

'ఏమిటీ వీళ్ళంతా ఆ ఫిలిం వీక్లీలూ, సినిమా పుస్తకాల్లో ఏముంటుందని అలా వెర్రెత్తినట్టు కొనేస్తారు? సినీతారల అర్ధనగ్న, నగ్న సౌందర్యాల్నిలాగా బ్లోఅప్ చేసి పెద్ద పెద్ద బొమ్మల్లో అచ్చేస్తున్నారుకదా! రాబోయే సినిమాల్లో మరింకెంతగా దిగజారిపోతున్నారో చూడడానికి కాబోలు! ఛీ, ఛీ!' అనుకున్నాడు. ప్రేమతం తాను అనుకున్నది జరగకపోవడంతో అలా ఆలోచిస్తున్నాడే కాని, సినిమా పత్రికల్లో విశేషాల్ని ఆసక్తిగా చదవడంతో వంటిబాబునే ఉండు ఒప్పుకోలేడు.

ఎట్టకేలకు ఎవరో ముప్పయ్యేళ్ళ వ్యక్తి ఆ వారపత్రిక కొన్నాడు. చూస్తున్న పుస్తకాన్ని చటుక్కున మూసేసి, రెండు గజాల దూరంలో ఆ వ్యక్తిని అనుసరించసాగాడు వంటిబాబు.

ఆ వ్యక్తి ఎక్కడైనా కూర్చుంటాడేమో, ఎప్పుడైనా పుస్తకం తెరిచి, ఏ కథైనా చదువుతాడేమో అని చూడసాగాడు వంటిబాబు. కాని, అతను ఎప్పటికీ కూర్చోడు. కనీసం విలబడి కూడా పుస్తకం తిరగెయ్యడు. అలా పిచ్చిపట్టిన వాడిలా ప్లాట్‌ఫారమంతా కలయ తిరుగుతున్నాడు.

అతని చేతిలో ఉన్న ఆ పెద్ద సూట్‌కేస్ బరువుకి చెయ్యి నొప్పెట్టి, కాసేపు కూర్చుంటాడేమో అని ఎదురు చూస్తున్న వంటిబాబుకి ఆనుకోకుండా ఆశాభంగం కలిగిస్తూ, ఆ పెద్ద మనిషి అవలీలగా సూట్‌కేస్‌ను మరో చేతిలోకి మార్చుకుంటూ మళ్ళీ తిరగసాగాడు.

వంటిబాబుకి క్షణక్షణానికీ నోపిక నశ్శిగిల్లి పోతూంది. ఇంతలో ఆ వ్యక్తి వంటిబాబు దగ్గరికి వచ్చి, "ఏమిటయ్యా! ఇందాకట్నుంచీ చూస్తున్నాను. నావెంటే తిరుగుతున్నావు. ఏమిటి నీ ఉద్దేశం? మార్చి మార్చి నా చేతివైపూ, సూట్‌కేస్‌వైపూ దొంగలా చూస్తున్నావ్!" అని అక్కడికి దగ్గరలో ఎవరితోనో మాట్లాడుతున్న పోలీసుని కేక వెయ్యబోతూండగా, "సారీ, సార్!

మీరు ఆ పొరపాటు చేసుకుంటున్నారు. నేను మీ కళ్ళకి దొంగలా కనిపించడం నా దురదృష్టం. ఒకసారి ఆ పత్రిక ఇస్తారేమోనని..." అని ఏం మాట్లాడాలో తోచక ఏదో నసిగాడు వంటిబాబు.

"హోహో! సారీ, మిస్టర్! మరేం అనుకోకు. అలా బెంచీమీద కూర్చుందాం!" అంటూ ఆ వ్యక్తి వంటిబాబుకి పత్రిక ఇచ్చి అక్కడ కూర్చున్నాడు.

పత్రికలో నాలుగంటులు పేజీలు సీరియస్‌గా చదువుతున్నట్టు నటించాక, తన కథ అతడికి చూపించి, "ఈ కథ చాలా బాగుంది, సార్! రచయిత బాగా రాసుకొచ్చాడు. నా టైమ్‌పాస్ కోసమైనా మీరీ కథ చదవాలండీ! అంత బాగుంది!" అన్నాడు వంటిబాబు పత్రిక అతడికి ఇస్తూ.

"ఆహా! అలాగా!" అని కథ చదివాడు ఆ వ్యక్తి.

"ఎలా ఉందంటారు?" సూటిగా అతని వైపు చూస్తూ అడిగాడు వంటిబాబు.

"ఏమిటి? మీరు మరీ అంత ఆసక్తి చూపిస్తున్నారు?" అనుమానంగా అడిగాడు అతడు.

"అహా! మరేం లేదండీ! నాకా కథ బాగా నచ్చింది! మీ అభిప్రాయంలో అదెంతవరకూ బాగుందో చూద్దామని!" అనని చేసిన ప్రశ్నలో ఆ వ్యక్తి నమ్మాడా, లేదా అని ఆలోచిస్తూ అన్నాడు వంటిబాబు.

"చెప్పమంటారా? నా కా కథ ఏమీ బాగా లేదు! అంత అసహజంగా రచయిత కథని చివర్లో మలుపు తిప్పడం అసలు బాగాలేదు. బహుశా కొసమెరుపుకోసం అలా చేశాడన్నా, సమర్థించేటంత బలమైన కారణమేదీ నాకు కనిపించడంలేదు. అంతే కాక, శైలి విషయానికి వస్తే, అది మరీ ఘోరంగా ఉంది. అసలు ఈ కథని ఎడిటర్ ఎలా వేసుకున్నాడో, ఇందులో ఏంచూసి తీసుకున్నాడో నా కర్థం కావటంలేదు!" అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశా డా వ్యక్తి.

వంటిబాబు ముఖం వాడిపోయిన అప్పడంలా అయిపోయింది—అత ఇచ్చిన స్టేట్‌మెంట్‌కి.

ఇంకా ఉండబట్టలేక "అంతేనంటారా?" అని మళ్ళీ అడిగాడు వంటిబాబు.

"నిస్సందేహంగా నా కా కథ చదివిన తరవాత కలిగిన అభిప్రాయం ఇదే!" అని సెలవిస్తూ ఆ వ్యక్తి "మీరు ఈ సంచికలోనే పడిన మరో కథ—గాలిలో ప్రేమ—చదివారా?" అని అడిగాడు.

"లేదండీ!" అన్నాడు వంటిబాబు.

ఆ వ్యక్తి సిగరెట్ అంటించుకుంటూ, "అభిప్రాయానికి అభిప్రాయమే బదులుగా ఇవ్వండి. ఆ కథ మీరు చదివి మీ అభిప్రాయం తెలియచేయండి"! అన్నాడు.

'కొంపదీసి ఈయనే ఆ కథా రచయిత కాడు గదా?' అని అనుమానం మొలిచింది వంటిబాబుకి. మళ్ళీ అంతలోనే, 'ఆఁ! ఇతడికి నా కథలోని మలుపులూ, మెళికలూ తిన్నగా అర్థంకాక, కథలోని స్వారస్యం గ్రహించలేక ఏదో వాగేడు. ఇటువంటి వాడు రచయిత కాగలడా ఎక్కడైనా? కాడు! ఎంతవాళ్ళయినా ఈయనలో రచయిత లక్షణాల్లేవు' అని సమాధానపడి, ఆ కథ చదివాడు వంటిబాబు.

"కథ చాలా బాగా ఉందండీ! రచయిత చివర్లో తన టాలెంటును బాగా చూపుకున్నాడు. అనుకోని విధంగా సస్పెన్స్ క్రియేట్ చేస్తూ, సడన్‌గా మలుపు తిప్పి, పాఠకుల్ని ఆశ్చర్యంలో ముంచేశాడు. నిజంగా నా కథకంటే ఇదే చాలా బాగుంది!" అన్నాడు వంటిబాబు. అనేశాక గబుక్కున నాలుక కరుచుకున్నాడు.

"ఏమిటండోయ్ మీ కథ అంటున్నారు?" ఆ వ్యక్తి అడిగాడు.

"అబ్బే! ఏం లేదండీ! నేను మీకు చూపించిన కథకంటే బాగా ఉందని!" అనేశాడు.

"మీ అభిప్రాయం కరెక్ట్‌గా అదేనా? అంత బాగా ఉందా కథ?" మళ్ళీ అడిగాడు ఆ వ్యక్తి.

"అవునండీ! ఆ కథమీద ముమ్మాటికీ నా అభిప్రాయం అదే!" వాక్కి చెప్పాడు వంటిబాబు.

ఇంతలో గార్డు విజిల్ వినిపించింది. స్టేషన్లో ఆగివున్న బండి కదలడానికి సిద్ధంగా ఉందని అప్పుడంగా చూడు బాహాల్లోనూ గొణుక్కున్నాడు.

"చాలా థాంక్సండీ! ఆ కథా రచయితని నేనే! వస్తా! బండి కదలబోతూంది!" అన్నాడు పదరు గాలిలో ప్రేమ కథా రచయిత బుజ్జిబాబు.

"ఆఁ!" అని నోరు తెరుచుకొని ఉండిపోయాడు వంటిబాబు. అంతలోనే మళ్ళీ తేరుకొని, "అరె! చాలా విచిత్రంగా ఉంది! నోట్ల ప్రేమ కథా రచయిత వంటిబాబుని నేనే! మిమ్మల్ని పరీక్షిద్దామని ఇలా ప్లాట్‌ఫారం వెంటపడ్డాను" అని వివరించేసరికి 'మీరా వసుగుండా, గొణుగుడూ నాసి ఆ కథ మీ రచనే అనుకున్నానులెండి!" అని బండి వేగం అందుకోవడంతో చెయ్యి ఊపాడు బుజ్జిబాబు.

దూరం అవుతున్న ట్రెయిన్ వంక చూస్తూ, అయోమయంగా నిలబడిపోయాడు రచయిత వంటిబాబు.

❀